డిజిట్-మెరిట్



# 1,69,000

కోట్ల రూపాయలు

2014-23 మధ్యకాలంలో సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ప్రభుత్వం వెచ్చించిన మొత్తం.


థర్డ్ అంపైర్



తెలంగాణ సీఎం కేసీఆర్ రైతు బాంధవుడు. స్వతంత్ర భారతంలో 75 ఏండ్ల పాలనలో ఏ ప్రభుత్వం గానీ, ఏ నాయకుడు గానీ కేసీఆర్‌లా రైతు సంక్షేమ చర్యలు చేపట్టలేదు.

▪ శివ కుమార్ శర్మ,
ఐక్య రైతు సమితి నాయకుడు, మధ్యప్రదేశ్

థౌజండ్ వాలా..




కౌంట్ డౌన్ 22



# తెలంగాణ జైత్రయాత్ర 2023

హైదరాబాద్ | బుధవారం 8 నవంబర్ 2023 నమస్తే తెలంగాణ

www.ntnews.com



## నేతన్నకు దన్నుగా..

చేనేత కార్మికులు బతకాలి. మరమగ్గాలు నడవాలి. వాళ్లకు పని పుట్టియ్యాలి. ప్రభుత్వమే ఆ బాధ్యత తీసుకుంది. మరమగ్గాలు ఉన్న నేత కార్మికులకు పని కల్పించాలని బతుకమ్మ చీరల పంపిణీ పథకం తెచ్చినం. ఒకనాడు అప్పుల పాలైన చేనేత కార్మికులు ఎందరో ఉరి పెట్టుకొని బలవన్మరణం పాలయ్యారు. నేతన్నల కన్నీళ్లు తుడవాలని మానవతా దృక్పథంతో 'బతుకమ్మ చీరల' పథకానికి శ్రీకారం చుట్టినం. వాళ్లను కాపాడుకోవడం బాధ్యతగా భావించాం. కానీ, ఇవేం అర్థం చేసుకోకుండా కొందరు దుర్మార్గులు బతుకమ్మ చీరలపై ఏది పడితే అది మాట్లాడటం బాధాకరం. ▪ కేసీఆర్

**బతుకులో భరోసా ఉండాలంటే.. 'తల్లిదండ్రులు ఇచ్చిన ఆస్తులైనా ఉండాలి. ఎదిగొచ్చిన కొడుకులైనా ఉండాలి' అంటారు పెద్దలు. నిర్మలక్కకు ఆస్తుల్లేవు సరికదా.. అప్పులున్నయ్. కొడుకులున్నరు. ఇద్దరూ బుద్ధిమంతులే! పెద్దోడు ఆసరాకొచ్చిండు. ఇంటి బాధ్యత తన భుజాన వేసుకున్నడు. చెల్లె పెండ్లికి నిలవడ్డడు. తమ్ముణ్ని చదివించిండు. భర్త, తను, పెద్ద కొడుకు ఈ ఆరుచేతులు కలిసినా.. అప్పులదే పైచేయి అయ్యింది. అవమానాలు ఎదురయ్యాయి. పగవాడికి కూడా రాకూడని కష్టం వచ్చింది. నిర్మలక్క జీవితంలో నిమ్మలం లేకుండా పోయింది. ఆ చేనేత చీకటి జీవితాల్లో నేతన్న బీమా వెలుగై వచ్చింది. సర్కారు పాలన ఆ కుటుంబానికి అండగా నిలిచింది. గుండె పగిలిన నిర్మలక్క గుండె ధైర్యంతో ఏమంటున్నదో చదవండి...**



### నిర్మలక్కను గట్టెక్కించిన నేతన్న బీమా

- గతంలో ఉపాధి లేక పస్తులు
- అప్పుల పాలైన నేతన్న కుటుంబం
- దేశం పోయినా తీరని దరిద్రం
- నీడనిచ్చిన డబుల్ బెడ్రూం ఇల్లు
- ఆసరాగా బీడీ పింఛన్

దిల్ సే

# కేసీఆర్ అన్నకే రుణపడ్డం



**మాది** చేనేత కుటుంబం. నిమ్మపల్లి గ్రామం. బతకనీకి సిరిసిల్లకు అచ్చినం. ఊళ్ల జాగలేం లేవు. ఇన్ని దినాలూ అద్దె ఇంట్ల ఉన్నం. మా ఆయన మల్లికార్జున్ మగ్గం పనికి బోయేది. నేను బీడీలు సుట్టేది. మగ్గం బాగ తగ్గింది. బట్టకు, పొట్టగ్గిన తిప్పల య్యింది. దేశంబోతే బత్కుతమని మా ఆయన 2008ల దుబాయ్ పోయిండు. ముగ్గురు పిల్లలు నాతో ఉన్నరు. మా పెద్దోడు సూర్యనారాయణ సిరిసిల్ల గౌర్నమెంట్ కాలేజీల చదివిండు. 'ఇగ పెద్ద సదివి చ్చుడు మాతోని కాదు బిడ్డా!' అనంటే.. 'బాకీ తెచ్చి సది వియ్యమన్నడు' మావోడు. అప్పటికే మస్తు అప్పులు న్నయ్. మిత్తి మీద మిత్తి కట్టలేక నిండా మునిగున్నం. సెప్పంగ సెప్పంగ సదువు ఆపి నేసుడు పని నేర్సిండు. బాకీలు తీరుత్తనని పనిల దిగిండు. ఆయాల్టి సంది వాడే మా ఇంటి పెద్దయ్యిండు.

### అప్పులు తీరక ఆగమయినం

ఈడ కూలి పైసలతోని ఎల్లకపోతుండే. వాళ్ల నాన్న దుబాయ్‌ల చిన్నచిన్న పనులు చేస్తుండే. ఇంట్ల ముగ్గురం రెక్కలు ముక్కలు చేసుకున్నా మూడు పూటల తింటే అయ్యాల పండుగన్నట్టు ఉంటుండే! గిట్ల కాదని పెద్దోడు 'నేను గిన దేశం బోత' అన్నడు. దుబాయ్ ఏజెంట్లు మోసం చేసిండ్రు. మొత్తం అప్పులు ఆరు లక్షలయినయ్! అట్ల కొంచెం ఆగమైనం. ఎట్లయితేంది తండ్రి తానికి పొయ్యిండు. ఆడ మిలటరీ క్యాంప్‌ల ఆఫీస్‌బాయ్ లెక్క చేరిండు. గాడ ఇద్దరు ఎంత కష్టపడితేంది! బాకీ ఒడిస్తెనా!! పస్తులుండి కష్టపడి నాలుగు లక్షల బాకీ తెంపినరు. కొన్ని దినాలకు పెద్దోడు ఫోన్ చేసిండు. 'ఏసీ పడక.. పానం పాడైతుందమ్మా' అని చెప్పిండు. 'బాధలు పడుకుంట ఉండుడు ఎందుకు బిడ్డా! ఈడనే ఏదో పని చూస్కో' అని రమ్మని చెప్పిన. ఈడికి అచ్చినాంక దొరికిన పని జేస్కుంట ఉన్నడు. నేను దారం కండెలు సుట్టనీకి పోయేది. పొద్దంత దారం సుట్టీ సుట్టీ సేతులు పడిపోతుండే! మల్లా రాత్రికి బీడీలు సుట్టేది. బీడీలు సుడితే గౌర్నమెంట్ రెండువేలు పింఛన్ ఇస్తది. గా పైసలు మస్తు అక్కర కొచ్చేది. జర్రంత అప్పులు తీరుతున్నయ్ అన్నంతల కూతురుకు మంచి సంబంధం అచ్చింది. కట్నం లేకుండ చేసుకుంటమన్నరు. ఎంత కట్నం అద్దన్నా.. పిల్లకింత బంగారం పెట్టాల్నని మల్లా అప్పు చేయక తప్పలేదు. బాకీ నాలుగు లక్షలై కూసుంది. మా ఆయన 'దేశం పోదాం' అన్నడు. మావోడు సిరిసిల్లల వార్పింగ్ పనికి పోతా అన్నడు. సక్కగ పని చేస్కుంట.. చెల్లెలిని అర్సుకునేటోడు. 'తమ్ముడా నా సదువు ఆగమైంది. నిన్నయినా సదివిస్తా' అని రెండోవోణ్ని ఐటీఐ దాంక సదివిచ్చిండు.


డబుల్ బెడ్రూం ఇంటి ముందు నిర్మల, మల్లికార్జున్ దంపతులు

### అడుగబోతె పిల్లనియ్యలె

గింత మంచి పిల్లగాడికి పిల్లను ఎవ్వలియ్యలే! 'మీకు ఇల్లా, పొలమా! పిలగాడేం జేస్తడు' అని అడిగేది. గమ్మతు మాటలు మస్త్ అన్నరు. గవన్నీ పిల్లగాడి దమాక్ కరాబ్ చేసినయేమో! 'ఇగ నాకు పెండ్లి కాద'ని మనసుల పెట్టుకున్నట్టుండు. ఓ దినం 'అమ్మా! ఈడిదాంక పొయ్యొస్తా' అని గడప దాటిన బిడ్డ పొద్దుగూకినా రాలే. మర్నాడు (2022 అక్టోబర్ 31) పొద్దుగాల లోయర్ మానేర్‌ల తేలిండు. మాకు ధైర్యం చెప్పిన పెద్దోడు డ్యామ్‌ల పడి ఆత్మహత్య చేసుకున్నడు.

### కిరాయి బతుకులు

కొడుకు సచ్చిపోతే పుట్టెడు దుఃఖంల ఉన్న. పోస్టుమార్టం అయినంక శవాన్ని ఇంటికి తెస్తాంటే ఓనరు అద్దన్నడు. ఇంటి ముంగట నడిరోడ్డు మీద శవాన్ని పెట్టినం. ఓనరు ఇంట్లకు రానీయక పోతే యాడికి పోవాల్నో అర్థం గాలే! మా బిడ్డ మామ వాళ్లింటికి రమ్మన్నడు. కాటి నుంచి అల్లుడింటికి పోయినం. 'మావా నువ్వు ఎందుకు బాధపడుతాన్నవ్. చెట్టంత కొడుకు పోయిండు. ఏడిస్తే వస్తడా? మీరూ మాతోని ఉండండి' అని అల్లుడు ధైర్యమిచ్చిండు. గుండె పగిలిన మాకు చిన్న గూడు దొరికింది. ఇంతల్నే డబుల్ బెడ్ రూమ్ ఇల్లచ్చింది!

### అన్న పాలన

నాకు అయ్య లేడు. అవ్వ లేదు. తోడబుట్టినోళ్లు లేరు. కొడుకులున్నరని బతుకుతాన్న. చేతికచ్చిన కొడుకు ఆగమై పోయిండు. మా బతుకులన్నీ చీకటైనయ్. కొడుకు సచ్చిపోయిన రెండు నెలలకు నేతన్న బీమా కింద ప్రభుత్వం అయిదు లక్షలు ఇచ్చింది. మాకు ఎవలూ సాయం జేసేటోళ్లు లేరు. కేసీఆర్ సారే సాయం జేసింది. కేటీఆర్ సిరిసిల్లకు అచ్చి చెక్ ఇచ్చిండు. మమ్మల్ని బాకీల నుంచి ఆదుకున్నడు. 'అమ్మా మీకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇప్పిస్తమన్నరు. అట్లనే ఇచ్చిండు. లేకుంటే మేం గూడ మా కొడుకు లెక్క ఆగమయ్యేటోళ్లం. రోడ్డున పడ్డం ఇగ మాకూ సావే దిక్కని అనుకుంటున్నప్పుడు ఆడబిడ్డకు ఆపదొస్తె అయ్య లెక్క... అన్న లెక్క... కేసీఆర్ అన్న మమ్మల్ని ఆదుకున్నడు. బయట తెచ్చిన రుణాలన్నీ తీరినయ్. బాధలన్నీ పోయినయ్. ఇగ ఒక్క రుణం మిగిలింది. కేసీఆర్ అన్న ఒక్కనికే బాకీ పడ్డం. జీవితాంతం రుణపడి ఉంటం.

### ఓ తండ్రి వ్యథ

**మా** నాయినకు నేనొక్కడినే. నేను సిరిసిల్లల పుట్టిన. మా నాయనది నిమ్మపల్లి. పని కోసం సిరిసిల్లకు అచ్చిండు. మగ్గాలు పెట్టి లాస్ అయిండు. మాకు ఊళ్ల ఉన్న భూములన్నీ పోయినయ్. నాయిన తోని భీవండి పోయిన. అటునుంచెల్లి సూరత్ వెళ్లినం. నాయిన ఆడనే సచ్చిపోయిండు. అప్పుడు నాకు పద్నాలుగేండ్లు. నేను అమ్మమ్మ వాళ్ల ఇంటికి అచ్చిన. బడి మానేసి జీతం కుదిరిన. అప్పటి సంది కూలి బతుకే. పెండ్లి చేసుకొని కిరాయింట్ల ఉన్న. మొన్నటి దాంక పవర్ లూమ్ మీద సాంచెలు నడిపిన. నాయిన రోడ్డు మీదనే పోయిండు. అట్లనే కొడుకు సచ్చిపోతే రోడ్డు మీదే పెట్టుకున్న. బతుకిట్ల బజారుపాలైందని ఏడుస్తున్న మాకు గవర్నమెంటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లిచ్చింది. ఇన్నేండ్లకు మాకంటూ ఉందని చెప్పుకోనికి ఇదొక్కటే ఉంది.

● మల్లికార్జున్

...✍ నాగవర్ధన్ రాయల
📷 కనుకుంట్ల రవికుమార్

# బీసీలను ముంచిన కాంగ్రెస్

**కాంగ్రెస్‌ను వీడి బీఆర్‌ఎస్‌లో ఎందుకు చేరారు ?**

**కాంగ్రెస్‌లో** కష్టపడేవాడికి విలువ లేదు. పారాచూట్ లీడర్లకే ప్రాధాన్యమిస్తున్నారు. మల్కాజిగిరి టికెట్ నాకు వస్తుందని ఆశించా. మెదక్‌లో తన కొడుకుకు సీటు ఇవ్వలేదనే స్వార్థంతో మైనంపల్లి బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చాడు. నా సీటు తను లాక్కున్నాడు. ఈ రెండు కారణాల వల్ల కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పా.

ఫ టా ఫ ట్

**రేవంత్‌రెడ్డి టికెట్లు అమ్ముకుంటున్నాడని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తున్నారు.. దీనిపై మీ కామెంట్?**

**అవి** ఆరోపణలు కాదు, వాస్తవాలు. కాదని చెప్పే దమ్ము రేవంత్‌కు లేదు. నేను 30 ఏండ్లుగా కాంగ్రెస్‌కు సేవలు చేశా. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేశా. నన్ను కాదని మొన్న పార్టీలో చేరిన మైనంపల్లికి టికెట్ ఇచ్చాడంటే... అమ్ముకున్నట్టే కదా!


నందికంటి శ్రీధర్

Interview

**మీకు అవకాశం రాలేదని పార్టీ మారారా! ఇంకా మరేదైనా కారణాలు ఉన్నాయా?**

**కాంగ్రెస్‌లో** ఎంతసేపూ అగ్రవర్ణాల ఆధిపత్యమే! బీసీ నాయకులను ఆ పార్టీలో ఎదగనివ్వరు. ఉద్దేశపూర్వకంగా తొక్కేస్తుంటే చూస్తూ, ఊరుకోలేకపోయా! నందికంటి శ్రీధర్ ఒక్కడే కాదు.. చాలామంది బీసీ నేతలు అవమానాలు ఎదుర్కొన్నారు. పొన్నాల లక్ష్మయ్య లాంటి సీనియర్ నేతపై మీడియా సమక్షంలో రేవంత్ నోటికొచ్చినట్టు మాట్లాడటం మీరూ చూశారు. ఇక ఇంటర్నల్‌గా బీసీలకు ఎలాంటి గౌరవం దక్కుతుందో మీరే అర్థం చేసుకోవచ్చు! అంతెందుకు పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ గౌడ్ తదితర బీసీ నాయకుల పేర్లు రెండో జాబితాలో ఇచ్చారంటే కాంగ్రెస్‌కు బీసీలపై ఏ పాటి గౌరవం ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

**మీకు కాంగ్రెస్ మీద నమ్మకం పోయిందా? రేవంత్ రెడ్డి మీదా..**

**కుటుంబానికి** దూరంగా ఉండి, డబ్బులు ఖర్చు పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డా. అలాంటి మాకు అవకాశం ఇవ్వకుండా, ఎదగనివ్వకుండా చేయడం మనస్తాపానికి గురి చేసింది. అదే బీఆర్‌ఎస్‌లో అయితే.. కష్టపడ్డవారికి ఉన్నత స్థానం, గౌరవం ఇవ్వడం నాకు నచ్చింది. కాంగ్రెస్ పార్టీలో చాలామంది నేతలకు పార్టీ మీద, రేవంత్ రెడ్డి మీద నమ్మకం పోయింది.

**మల్కాజిగిరి ప్రభావం బీఆర్‌ఎస్‌కు ప్లస్ అవుతుందని భావిస్తున్నారా?**

**నందికంటి** శ్రీధర్ ప్రభావం ఎంత ఉంటుందన్న విషయం పక్కన పెడితే.. మల్కాజిగిరి ప్రజలకు ఆలోచన ఎక్కువ. ఎవరిని గెలిపించాలి. ఎవరికి ఓటేయాలి. అనే విషయంలో వారికి ఫుల్ క్లారిటీ ఉంటది. ప్రజలకు నా మీద ఉన్న నమ్మకాన్ని, బీఆర్‌ఎస్‌కు ఓటేయాల్సిన అవసరాన్ని వారికి అర్థమయ్యేలా వివరిస్తా. మైనంపల్లిని ఓడించేందుకే నందికంటి శ్రీధర్ పనిచేస్తడు. మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరిలో గెలుస్తుండు. ఇందులో మార్పులేదు.

▪ సుంకరి

## వైరాగ్యాలు దూరం

సూపర్ విజన్

**ఈ** ఉరుకుల పరుగుల జీవితంలోనూ సాధారణంగా మనిషికి రెండు వైరాగ్యాలు ఉంటాయని అంటుంటారు. అందులో ఒకటి ప్రసూతి వైరాగ్యం. మరొకటి శ్మశాన వైరాగ్యం. ప్రసూతి సమయంలో ఆ ప్రక్రియలోని కష్టాన్ని అనుభవించిన మహిళలు మరోసారి పిల్లలను కనొద్దని వైరాగ్యానికి లోనవుతుంటారు. అలాగే ఎవరి అంత్యక్రియలకైనా వెళ్లినప్పుడు ఆ పరిసరాలను చూసి మనుషులు వైరాగ్యానికి గురవుతుంటారు. ఈ వైరాగ్యాలు తెలంగాణలో కనుమరుగయ్యాయి. మాతా శిశు సంరక్షణకు ప్రభుత్వ దవాఖానలను అత్యాధునికంగా సకల వసతులతో తీర్చిదిద్ది, కేసీఆర్ కిట్ అందించి ప్రసూతి వైరాగ్యాన్ని దూరం చేశారు కేసీఆర్. అలాగే శ్మశానం అంటే భయంకరమైన వాతావరణం అనే భావనను చెరిపేస్తూ వైకుంఠధామాలను ఉద్యానవనాల్లా అత్యద్భుతంగా తీర్చిదిద్ది శ్మశాన వైరాగ్యాన్ని దూరం చేశారు. ఇలా జంట వైరాగ్యాలను దూరం చేసిన వైవిధ్య పాలకుడిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్రలో నిలిచిపోతారు.


▪ ఎ.వంశీధర్

## సమజయిందా..

**కర్ణాటకలో** అపజయం మూట కట్టుకున్న స్టార్ క్యాంపెయినర్స్‌నే తెలంగాణ ఎన్నికల ప్రచారానికి బీజేపీ అధిష్ఠానం నియమించింది. అసలే తెలంగాణలో పార్టీకి అంత సీన్ లేదని సీనియర్లు పోటీకి నిరాకరించారు. పొరపాటున టికెట్ కేటాయించకుండా, పరిశీలనకు తమ పేర్లు రాకుండా... జాబితా నుంచి ముందుగానే తొలగించేసుకున్నారు. అభ్యర్థులు దొరకక కొన్ని సీట్లు పవన్ కళ్యాణ్‌కు అంటగట్టారు. అయినా ఇంకా సీట్లు మిగిలిపోవడంతో తల మాసినోడు ఎవడైనా తగలక పోతాడా అని ఎదురు చూస్తున్నారు. బహిరంగ సభలు కూడా దండగేనని ప్రచార రథాలతో పని కానిస్తున్నారు. తెలంగాణ పరిస్థితి ఏమిటో అధిష్ఠానానికి కూడా బాగానే అర్థం అయినట్టు ఉంది కదూ!

▪ వెల్జాల

ఎటమటం!



## ఖుల్లం ఖుల్లా

రేపిస్టులు, హంతకులకు పూలగుత్తులిస్తారు
నిజం పలికినోళ్లను ఓర్వలేరు మాస్తారు
మధ్యయుగాలకు సాగుతున్నది మీ పయనం
మేమంతా నిలబడితే తప్పదింక పలాయనం

బ్యాంకులను ముంచినోళ్లు మీ అనుంగు అనుచరులు
అరిష్టాలు, నష్టాలు మీరొసగిన ఫలితాలు
కార్పొరేటు సిరిమంతులు మీకు జిగిరి దోస్తులు
నిరుపేదల కష్టాలు మీకు పట్టవు అసలు

...✍ దండమూడి శ్రీచరణ్